జవహర్‌నగర్: పాపయ్యనగర్‌కాలనీలో పర్యటిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

కాప్రా వంపుగూడ సమీపంలో రోడ్లపై నిలిచిన వరదనీటిని మళ్లిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది, పర్యవేక్షిస్తున్న ఏఈ అభిషేక్

ఉప్పల్: వరదనీటి ప్రాంతాల్లో పర్యటిస్తున్న బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లి చౌరస్తాలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు, పరిశీలిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

చినుకు..వణుకు

- లో తట్టు ప్రాంతాలు జలమయం
- కూలిన చెట్లు, విద్యుత్‌స్తంభాలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- ఇబ్బందులు పడిన ప్రజలు
- మత్తడిదుంకిన పలు చెరువులు
- పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి, మేయర్లు,కార్పొరేటర్లు, అధికారుల పర్యటన
- ముమ్మరంగా సహాయక చర్యలు
- పాల్గొన్న అత్యవసర బృందాలు

శామీర్‌పేట: అలియాబాద్-బాబాగూడ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు వద్ద పోలీస్ పహారా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శివ సాయినగర్‌లో వర్షంలో పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ జగన్, ఈఈ హరిలాల్, ఏఈ కీర్తి తదితరులు

శామీర్‌పేట: లక్ష్మాపూర్‌లో డప్పు రాములు ఇంటిపై విరిగిపడిన భారీ వేప వృక్షం

మల్కాజిగిరి:టెంపుల్ అల్వాల్‌లో రోడ్డుపై విరిగిపడిన భారీ వృక్షం

పీర్జాదిగూడలో కూలిన చెట్టు

మేడ్చల్ పట్టణంలో రైల్వే వంతెన కిందకు చేరిన నీరు

చర్లపల్లి, సెప్టెంబర్ 1: నియోజకవర్గ పరిధిలో ఎడతెరిపి కురుస్తున్న వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, శివసాయినగర్, నాగార్జున నగర్ కాలనీ, సాయిమిత్ర టవర్స్, వీఎన్‌రెడ్డినగర్‌తదితర ప్రాంతాల్లో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఇంజినీరింగ్ ఈఈ హరిలాల్, ఏఈ కీర్తితో కలిసి కాలనీలలో పొంగుతున్న భూగర్భ డ్రైనేజీలను పరిశీలించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో నియోజకవర్గ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సర్కిల్ అధికారులు పొంగుతున్న డ్రైనేజీలు, నాలాలపై దృష్టి సారించి వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇబ్బందులు తలెత్తితే అధికారులు, తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లలో వర్షం నీరు నిలువకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి వర్షంతో ఇబ్బందులు పడుతున్న కాలనీల్లో సహాయక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, నాయకులు మహేశ్‌గౌడ్, వెంకటేశం, రాజేశ్వర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, వెంకటేశ్‌గౌడ్, అనిల్, నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, రామిరెడ్డి, రామచంద్రారెడ్డి, అశోక్, నర్సింహులు, రాజు, మల్లేశ్,కాలనీవాసులు పాల్గొన్నారు.

- **మల్కాజిగిరి:** ఓల్డ్ అల్వాల్, టెంపుల్ అల్వాల్‌లో భారీ వర్షాలకు రోడ్డుపైన విరిగిపడిన చెట్లను అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో కలసి తొలగించారు.
- **జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పలు ప్రాంతాల్లో చెట్లు నెలకొరిగి, స్తంభాలు కిందపడిపోయాయి. నోబుల్‌స్కూల్ సమీపంలో భారీ వృక్షాలు నెలకొరిగాయి. పాపయ్యనగర్‌లో వర్షపు నీటిని లోతట్టు ప్రాంతాలకు వెళ్లేలా కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ చర్యలు చేపట్టారు. వైఎస్సార్‌నగర్‌లో రెండు భారీ వృక్షాలు, రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఓ ఇంటిపై విద్యుత్ స్తంభం విరిగి పడటం తో ఎలాంటి ప్రమాదం జరగలేదు. విద్యుత్ ఏఈకి వైఎస్సార్‌నగర్ కాలనీవాసులు ఫోన్ చేసిన స్పందించలేదని వాపోతున్నారు.
- **కాప్రా:**కాప్రాలోని వంపుగూడ, సాకేత్‌కాలనీ, మాణిక్ సాయి ఎంక్లేవ్, డీఎల్ఆర్ ఎంక్లేవ్, హైటెన్షన్‌లైన్ రోడ్డు, హస్తినాపురి కాలనీ తదితర కాలనీల్లో వర్షం కురియడంతో ఆయా ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జీహెచ్ఎంసీ ఎమర్జెన్సీ మాన్‌సూన్ సిబ్బంది, ఇతర సిబ్బంది ఆయా ప్రాంతాల్లో నిలిచిన వర్షపునీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వర్షపునీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారని ఏఈ అభిషేక్ తెలిపారు.
- **ఉప్పల్:** ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిలుకానగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ఉప్పల్ ప్రధాన రహదారిలో రోడ్డు కుంగిపోయింది. ఈ నేపథ్యంలో ఉప్పల్ సర్కిల్ ఈఈ నాగేందర్ ఆధ్వర్యంలో తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టారు.
- **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్,పోచారం,మండల గ్రామాలలోని చెరువు కుంటలు,రోడ్లు,కాలనీలు జలమయమయ్యాయి. చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. పోచారంలోని సంస్కృతి టౌన్‌షిప్ ఫ్లైఓవర్ వద్ద నీరు నిలిచి చెరువును తలపించింది.ఎరుమల్లె వాగులో వర్షపునీరు వరంగల్ సర్వీస్ రోడ్డు పైనుంచి ప్రవహించింది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.
- **కీసర:** కీసరలో పడిన భారీ వర్షాలకు పలు చోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం కల్గింది. విద్యుత్ అధికారులు మరమ్మతులు చేశారు. కీసరలోని ఎస్సీ కాలనీలో నారాయణ ఇల్లు కూలిపోయింది.
- **నేరేడ్‌మెట్:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయకనగర్, నేరేడ్‌మెట్, యాప్రాల్, గౌతంనగర్ డివిజన్‌లు తడిసి ముద్దయ్యాయి. మధురానగర్ రోడ్డు నంబర్ 1, నేరేడ్‌మెట్ చౌరస్తాలో భారీ వృక్షాలు నేలకొరిగాయి.
- **శామీర్‌పేట:**అలియాబాద్-బాబాగూడ మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. లోతట్టుప్రాంతాలను అధికారులు పరిశీలించారు. శామీర్‌పేట చెరువు, అలియాబాద్ వాగు ప్రాంతంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. లక్ష్మాపూర్‌లో డప్పు రాములు ఇంటిపై భారీ వేపచెట్టు కూలిపడింది. తూంకుంట మున్సిపాలిటీలోని 9వవార్డులో విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగాయి. చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటగో పాల్ సిబ్బందితో సంఘటనా స్థలాలను సందర్శించారు.
- **మేడ్చల్ కలెక్టరేట్:** నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో చెట్లు నెలకొరిగాయి. పలు కాలనీల్లో వర్షపు నీరింది. రాంపల్లి చౌరస్తాలో వర్షపు నీరు రోడ్డుపై రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నాగారం ఓల్డ్ విలేజ్ మహంకాళి ఆలయం వద్ద సుమారు 50 ఏండ్ల రావి చెట్టు కూలిపోయింది. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో ఎమర్జెన్సీ కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. నాగారం 9640010 053. దమ్మాయి గూడ 9000121039, 9154075624 ఫోన్ నంబర్లను సంప్రదించా లని సూచించారు.
- **పీర్జాదిగూడ:** కార్పొరేషన్ పరిధి పలు డివిజన్లలో లోతట్టు ప్రాంతాలను పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
- **మేడ్చల్:** మేడ్చల్‌లోని పెద్ద చెరువు అలుగు ఉధృతి పెరిగింది. మేడ్చల్-గౌడవెల్లి దారిలో, మేడ్చల్-కిష్టాపూర్‌దారిలో రోడ్డుపై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలో మున్సిపాలిటీ డీఈ విజయలక్ష్మి పర్యటించారు.

జవహర్‌నగర్‌లో స్కూల్ గోడపై విరిగిపడిన భారీ వృక్షం

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లి లక్ష్మీనగర్‌లో రోడ్డుపై పడిన చెట్టు

ఉప్పల్ ప్రధాన రోడ్డుపై కుంగిన రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న సర్కిల్ ఈఈ నాగేందర్

మేడ్చల్-గౌడవెల్లి దారిలో రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న నీరు

ఘట్‌కేసర్‌లో నిండుకుండలా దర్శనమిస్తున్న తెట్టేరు చెరువు.

మల్కాజిగిరి: ఓల్డ్ అల్వాల్‌లో రోడ్డుపై విరిగిపడిన చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

జవహర్‌నగర్: వైఎస్సార్‌నగర్‌లో ఓ ఇంటిపై కూలిన విద్యుత్ స్తంభం

జవహర్‌నగర్: అరుంధతినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై విరిగిపడిన భారీ వృక్షం

పెద్ద చెరువు అలుగు పారడంతో మేడ్చల్-కిష్టాపూర్ దారి వంతెనపై నుంచి ప్రవహిస్తున్న నీరు

మేడ్చల్ పెద్ద చెరువును పరిశీలిస్తున్న డీఈ విజయలక్ష్మి

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ గణేశ్ ఉత్సవ కమిటీ నియామకం

మల్లాపూర్, సెప్టెంబర్ 1: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ గణేశ్ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా దేవేందర్, కోకన్వీనర్లుగా కిశోర్, ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలనగర్ కమ్యూనిటీహాల్‌లో హైదరాబాద్ భాగ్యనగర్ ఉత్సవ కమిటీ హెచ్‌బీకాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన గణేశ్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా గౌరి, మహేశ్, రాఖి, సుజల్ కుమార్, అజయ్‌గౌడ్, సాయిచరణ్, జితేన్, శ్రావణ్‌కుమార్, సాయికిరణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు అంజయ్య,బ్రహ్మచారి, డీఎల్. ప్రసాద్, రామ్ ప్రదీప్, తిమ్మారెడ్డి, లింగం, అమర్‌బాబు, చంద్రశేఖర్, బాల్‌రాజు, గోపాల్‌చారి, ఎస్.బాల్‌రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


హెచ్‌బీకాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో పలు పార్టీల నాయకులు

బ్రాహ్మణ గురువర్యులకు సత్కారం

ఉప్పల్, సెప్టెంబర్ 1: బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్‌లోని శ్రీసాయి త్రిశక్తి పీఠం ఆలయంలో ఓం శ్రీ గురుభ్యోనమః వేడుక వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ కుప్పా శ్రీనివాసశాస్త్రి హాజరై ప్రసంగించారు. అన్నిరంగాల లోని ప్రముఖులను గుర్తించి, గౌరవించడం అభినందనీయమన్నారు. బ్రాహ్మణులు నిత్య విద్యార్థిలా శ్రమపడుతూ సమాజంలో వస్తున్న మార్పులను తెలుసుకుంటూ, రాబోయో తరానికి తెలియచేయడం గొప్పవిషయమన్నారు. సమాఖ్య వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బ్రాహ్మణ గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిర్లమందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీనర్సింహాచార్యులు,



సమావేశానికి హాజరైన బ్రాహ్మణ ప్రతినిధులు

రాపాక వెంకట ప్రభాకర్, విద్యాదాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఉపాధ్యక్షులు కిషన్‌రావు, రణదీష్‌శర్మ, వేణుగోపాలశర్మ, నాగవెంకటరాంకుమార్, శంకరశర్మ, సంతోషిణి, బల్వంతరావు, మోహన్‌కుమార్‌గాంధీ, పావనిశర్మ, ఫణిందర్, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, సదాశివశాస్త్రి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నిరసన

కీసర, సెప్టెంబర్ 1: పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం నల్లటి దుస్తులు, నల్ల బ్యాడ్జీ ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షులు రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పెన్షన్ లేకుండా చేస్తున్న సీపీఎస్ అనే మహమ్మారి అంతం ఎంతో దూరంలో లేదన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూపీఎస్ కూడా అంగీకరించేది లేదని తేల్చిచెప్పారు. ఇక ముందు టీజీఈఈజేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ఓపీఎస్ సాధనలో ముందుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు యాదగిరి, జిల్లా బాధ్యులు విఠల్, రవీందర్‌రెడ్డి, మండల బాధ్యులు సుధాకర్, రాఘవ, నాయకులు రామచంద్రయ్య, భిక్షపతి, గోపాల్, కల్పన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు